## పెద్ద నాగారంలో సీసీ కెమెరాల ఏర్పాటు

- ఎస్సై బానోత్ వెంకన్న
- గ్రామ భద్రతకు టేకుల యాదగిరి రెడ్డి వెంటనే స్పందన



**నర్సింహులపేట,న్యూస్ ఇండియా ప్రతినిధి (సాయి)**నర్సింహులపేట మండలం పెద్ద నాగారం గ్రామంలో భద్రతా చర్యల భాగంగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. గ్రామస్థుల విజ్ఞప్తికి స్పందించిన తొర్రూర్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ టేకుల యాదగిరి రెడ్డి పోలీసులకు సీసీ కెమెరాలను అందజేశారు.

ఈ సందర్భంగా పోలీసులు మాట్లాడుతూ, సీసీ కెమెరాల ద్వారా గ్రామంలో నేరాలను నియంత్రించడంతో పాటు అనుమానాస్పద కదలికలను గుర్తించడం సులభమవుతుందని తెలిపారు.

కార్యక్రమంలో పిఎస్ఎస్ వైస్ చైర్మన్ బొబ్బ సంజీవరెడ్డి, వార్డు సభ్యుడు మందుల పరుశురాములు, మాజీ సర్పంచ్ బొబ్బ సోమిరెడ్డి, సప్పిడి వెంకట్ రెడ్డి చిలమల వెంకన్న, అగ్రపల్లి శ్యామ్, గ్రామ పెద్దలు, యువకులు మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న శ్రీమతి నీలం. షమీ రావు



**వరంగల్ సిటీ బ్యూరో న్యూస్ ఇండియా ప్రతినిధి (రవీందర్)** శ్రీమతి నీలం షమీ రావు . ఐ.ఏ.ఎస్., సెక్రటరీ మినిస్ట్రీ అఫ్ టెక్స్టైల్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వారు భద్రకాళి అమ్మవారు ఈరోజు. దర్శించుకున్నారు

వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళీ దేవస్థానమును ఈ రోజు ఉదయం శ్రీమతి నీలం షమీ రావు, ఐ.ఏ.ఎస్., సెక్రెటరీ, మినిస్ట్రీ అఫ్ టెక్స్టైల్స్, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వారు. సందర్శించారు. ఆలయానికి విచ్చేసిన శ్రీమతి షమీ రావు వారికి ఆలయ ఈఓ శ్రీమతి రామల సునీత, ప్రధానార్చకులు శ్రీ భద్రకాళి శేషులు పూర్ణకుంభం, మంగళవాద్యాలతో ఘనస్వాగతం పలికారు. శ్రీమతి షమీరావు వెంట శ్రీ అనిల్ కుమార్, డైరెక్టర్, టెక్స్టైల్స్ మరియు శ్రీ శశాంక్, ఎం.డి., టి.జి.ఐ.ఐ.సి తదితరులున్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహింపజేశారు. పూజానంతరం ఆలయ మహామండపంలో ప్రధానార్చకులు శ్రీ భద్రకాళి శేషు ఆధ్వర్యవమున అర్చకులు మహదాశీర్వచనం నిర్వహించి అమ్మవారి శేషవస్త్రములు బహూకరించి ప్రసాదములు అందజేశారు.

అనంతరం ఇటీవలె నూతనంగా నియమించబడిన తెలంగాణా రాష్ట్ర బ్రాహ్మణ పరిషత్ చైర్మన్ శ్రీ బస్వరాజు శ్రీనివాస్ ఆలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజానంతరం ఆలయ మహామండపంలో మమదాశీర్వచనం నిర్వహించి అమ్మవారి శేషవస్త్రములు బహూకరించి ప్రసాదములు అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ ధర్మకర్తలు శ్రీ ఓరుగంటి పూర్ణచందర్, శ్రీమతి మయూరి రామేశ్వర్రావు మాజీ ధర్మకర్త శ్రీ అడ్లూరి శ్రీనాథ్ తదితరులున్నారు.

### పెద్దమ్మ గుడి నిర్మాణమునకు విరాళామందించిన దాతలు



**న్యూస్ ఇండియా శ్రీరంగాపూర్** :శ్రీరంగాపూర్ మండల్ వెంకటాపూర్ గ్రామంలో శనివారం రోజున పెద్దమ్మ గుడినిర్మాణం కొరకు వెంకటాపూర్ గ్రామ కులస్తులు దైవ భక్తితో విరాళం అందించడం జరిగింది. గ్రామంలో అన్ని కులస్తులు తన వంతు ఆర్థిక సాయం అందించారు . కాబట్టి పెద్దమ్మ గుడి నిర్మాణనకు

1) క్రీస్తు శేషులు బాదేపల్లి సాయిబాబా గౌడ్, బాదేపల్లిరామన్ గౌడ్, మరియు ఆటోవెంకటయ్య గౌడ్ కలిసి గుడి పై ఉన్న చిన్న పెద్దమ్మ తల్లి విగ్రహాన్ని 20000 వేలు పెట్టి ఇప్పించారు. కాబట్టి

మేనేజ్మెంట్ సభ్యులకు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ భారతి ఎల్ల గౌడ్ మాజీ సర్పంచ్ కృష్ణయ్య మాజీ సర్పంచ్ శ్రీనివాసులు మెంటే పల్లి శంకర్ నాయుడు జర్నలిస్ట్ కుమ్మరి బాలరాజ్ వార్డ్ మెంబర్ సింగిల్ విండో డైరెక్టర్ శ్రీనివాస్ గౌడ్ టీచర్ శ్రీకాంత్ గౌడ్ సత్యనారాయణ గౌడ్, వెంకటయ్య గౌడ్ బుక్క ఆనంద్ సాకలి అశోక్ అబ్దుల్లా నాగన్న ఆంజనేయులు గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# భక్తి భావనలో పునీతమైన ఎల్లంపేట -- ఉమామహేశ్వరుని సమక్షంలో జనసందోహం!





**న్యూస్ ఇండియా తెలుగు దినపత్రిక మే 09 (మహబుబాబాద్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్)**
మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం, ఎల్లంపేట గ్రామం శనివారం ఒక ఆధ్యాత్మిక క్షేత్రాన్ని తలపించింది. తరతరాలు గుర్తుంచుకునేలా, ఊరు ఊరంతా ఏకమై నిర్వహించిన శ్రీ శ్రీ శ్రీ ఉమామహేశ్వర స్వామి వారి ప్రతిష్టాపన మహోత్సవం అంగరంగ వైభవంగా ముగిసింది. వేద మంత్రాల సాక్షిగా, మంగళవాయిద్యాల హోరులో స్వామివారు కొలువుదీరారు.

**వేడుకలో ప్రత్యేకతలు నాభిశీల ప్రతిష్ట (బొడ్రాయి)**

గ్రామానికి రక్షణగా భావించే గణపతి-పార్వతి నాభిశీల (బొడ్రాయి) ప్రతిష్టాపన కార్యక్రమం అత్యంత భక్తిశ్రద్ధల మధ్య సాగింది. గ్రామ సౌభాగ్యం కోసం నిర్వహించిన ఈ శాంతి హోమాల్లో భక్తులు తన్మయత్వంతో పాల్గొన్నారు.

ధ్వజస్తంభ ఆవిష్కరణ ఆకాశాన్ని అంటేలా సిద్ధం చేసిన ధ్వజస్తంభానికి ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రతిష్టాపన చేశారు. శివనామ స్మరణతో గాలిలో ఆధ్యాత్మిక తరంగాలు మార్మోగాయి.

**ఆకట్టుకున్న అలంకరణ**

చీకటి పడితే దీప కాంతులతో వెలిగిపోతున్న ఆలయ ప్రాంగణం, పగలు పచ్చని తోరణాలతో కూడిన గ్రామం.. ఎల్లంపేటను ఒక పండగలా మార్చేశాయి.

విశిష్ట అతిథుల సందడి - గాన గంధర్వ మానుకోట ప్రసాద్ పాటలు!

ఈ వేడుకకు ముఖ్య అతిథులుగా హాజరైన వారు కార్యక్రమానికి మరింత గరిమను తెచ్చారు:

నలమాస కృష్ణ (హైకోర్టు అడ్వకేట్): చట్ట సభల్లోనే కాకుండా, ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాల్లోనూ ముందుండే ఆయన, ఆలయ అభివృద్ధికి తనవంతు పూర్తి బాధ్యత తీసుకుంటానని ప్రకటించి భక్తులలో భరోసా నింపారు.

తెలంగాణ గొంతుకగా పేరుగాంచిన మానుకోట ప్రసాద్ తన గానంతో భక్తులను పరవశింపజేశారు. ఆయన ఆలపించిన శివతత్వ గీతాలు వేడుకలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

గ్రామ ఐక్యతకు నిదర్శనం

"మా ఊరు - మా గుడి" అనే నినాదంతో ఎల్లంపేట యువత, మహిళలు, పెద్దలు చేసిన కఠోర శ్రమ నేడు విజయవంతమైంది.

స్వామి వారి ప్రసాదం కోసం చుట్టుపక్కల గ్రామాల నుంచి వచ్చిన వేలాది మంది భక్తులకు నిర్వాహకులు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్నదాన ఏర్పాట్లు చేశారు.

చిన్నారుల భజనలు, కోలాట ప్రదర్శనలు గ్రామ వీధుల్లో పండగ వాతావరణాన్ని తలపించాయి.

ముగింపు సందేశం

కేవలం రాళ్లు, రప్పల ప్రతిష్ట కాకుండా.. మన సంస్కృతిని, సనాతన ధర్మాన్ని రాబోయే తరాలకు అందించడమే ఈ ఉత్సవాల ముఖ్య ఉద్దేశమని పెద్దలు పేర్కొన్నారు. ఎల్లంపేటలో నెలకొన్న ఈ శాంతి, సౌభ్రాతృత్వం జిల్లా వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది.





# హైడ్రా ఎక్కడ....?:...

- 307 లో యదేచ్ఛగా కబ్జా:
- నిద్ర మత్తులో కుత్బుల్లాపూర్ రెవిన్యూ అధికారులు:
- కోట్లాది రూపాయల ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం:
- పట్టించుకుని రెవిన్యూ యంత్రాంగం:
- హైడ్రా అధికారులైనా స్పందిస్తారా?:



**కుత్బుల్లాపూర్ మే 9( న్యూస్ ఇండియా ప్రతినిధి )**
కుత్బుల్లాపూర్ మండలం దేవేందర్ నగర్ లో భూ కబ్జాదారుల ఆక్రమణలకు అడ్డుఅదుపు లేకుండా పోతుంది. రెవిన్యూ అధికారుల నిర్లక్ష్యంతో కొట్లాది రూపాయల విలువైన ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం అవుతున్నాయి.గతంలో హైడ్రా ఈ ప్రాంతంలో పెద్ద ఎత్తున కూల్చివేతలు చేపట్టినా తీరు మార్చుకొని కబ్జాదారులు అదే ప్రభుత్వ స్థలంలో పెద్ద ఎత్తున రూమ్ లు నిర్మించి అధికారులకు సవాల్ విసురితున్నారు.ఇదంతా కుత్బుల్లాపూర్ మండలం తహసీల్దార్ కార్యాలయానికి కూతవేటు దూరంలోనే జరుగుతుంది అంటే రెవిన్యూ అధికారులను కబ్జాదారులు ఎంత లైట్ గా తీసుకుంటున్నారో అర్థం చేసుకోవచ్చు.

నిరు పేదలే లక్ష్యంగా: దేవేందర్ నగర్ గాలి పోచమ్మ బస్తీ సమీపంలోని 307 సర్వే నెంబర్ ప్రభుత్వ స్థలంలో టిప్పర్ లారీల ద్వారా నిర్మాణ వ్యర్థాలతో క్వారీ గుంతలు పూడుస్తున్న కబ్జాదారులు తమ అక్రమ దందాలో పేద ప్రజలనే లక్ష్యంగా చేసుకుంటున్నారు.బతుకు దెరువు కోసం నగరానికి వచ్చిన పేదలు ఎందరో తమ సొంతింటి కల కోసం అహర్నిశలు కష్టపడుతుంటారు. అలాంటివారినే టార్గెట్ గా చేసుకుంటున్న భూ కబ్జాదారులు తక్కువ ధరకు ప్లాట్ లు అమ్ముతామని ఆశజూపి వారి నుండి అందినకాడికి దండుకుంటున్నారు.కాసింత జాగ తమ పేరున ఉంటుందనే ఆశతో, తమ సొంత ఇంటి కల నెరవేరుతుందనే భ్రమలో పేద ప్రజలు అప్పులు చేసి మరి ఇక్కడ ప్లాట్ లు కొంటున్నారు.

అధికారులకు ఇంత... ప్లాట్ కు ఇంత: 307 లోని ప్రభుత్వ భూముల్లో ఒక్కో ప్లాట్ పది నుండి 15 లక్షలకు విక్రయిస్తున్న కబ్జాదారులు కాలి ప్లాట్ కు ఇంత........ రూమ్ కట్టుకుంటే ఇంత అంటూ అమాయక ప్రజల నుండి లక్షలాది రూపాయలు దండుకుంటున్నారు. ఒక్కో రూమ్ కు రెవిన్యూ అధికారులకు ఇంత ఇవ్వాలి అని ముందుగానే అక్కడ ప్లాట్ లు కొనేవారికి చెబుతున్నారని స్థానిక ప్రజలు చర్చించుకుంటున్నారు! దీంతో కబ్జాదారులు, అధికారులు మీకింత -మాకింత అన్న చందంగా కలిసిపోయారని విమర్శలు వెలువెత్తుతున్నాయి.ఇప్పటికైనా హైడ్రా అధికారులైనా స్పందించి కొట్లాది రూపాయల విలువైన ప్రభుత్వ భూములను కాపాడాలని స్థానికులు కోరుతున్నారు.

# ఉపాధ్యాయులపై ఒత్తిడి సరికాదు - ఏపీటీఎఫ్ కవిటిశాఖ



**( న్యూస్ ఇండియా ప్రతినిధి )**వేసవి సెలవుల్లోప్రధానోపాధ్యాయులకు,ఉపాధ్యాయులకు క్లస్టర్ ప్రణాళిక ఆవాసప్రాంత ప్రణాళిక,పాఠశాలప్రణాళిక పేరుతో ఒత్తిడి చేయడం సరికాదని,అది సమగ్రముగా రూపొందించవలసిన అవసరంఉంది,కాబట్టి దానికి సమయంఎక్కువ పడుతుందని అటువంటిది రెండురోజుల్లో వెంటనే ఇవ్వాలనివిద్యాశాఖ అధికారులు కోరడం ఉపాధ్యాయులను, ఒత్తిడికి గురిచేయడంసరికాదని ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్1938 కవిటి మండలశాఖఅధ్యక్షులు శ్రీరామ్మూర్తి.బిసాయి,ప్రధాన కార్యదర్శి బాగ.కృష్ణమూర్తి శనివారం అన్నారు.ఇప్పటికే రెమెడియన్ క్లాసెస్,బ్రిడ్జ్ కోర్స్,100 రోజుల ప్రణాళిక పేరుతో సెలవుల్ని సైతం హరిస్తున్నారు.వేసవిసెలవుల్లో కూడా అడ్మిషన్ డ్రైవ్, పాఠశాల ప్రణాళిక పేరుతో తాజాగా ఒత్తిడి చేయడం ఎంతవరకు సమంజసం. ఇప్పటికే తీవ్ర ఒత్తిడిలో ఉపాధ్యాయులు ఉన్నారు, పైగా అత్యవసరం అంటూ ఎక్కడెక్కడో ఉన్న ఉపాధ్యాయులను రప్పించడం భావ్యం కాదు. అలాంటప్పుడు స్కూల్ ఎడ్యుకేషన్ విభాగాన్ని వెకేషన్ డిపార్ట్మెంట్ నుంచి తప్పించాలి.రాష్ట్ర జిల్లా మండల విద్యాశాఖకు సంబంధించిన అధికారులు పాఠశాలప్రణాళిక హేబిటేషన్ ప్రణాళిక రూపొందించడంలో ఉపాధ్యాయులకు తగినంత సమయం పాఠశాల పునః ప్రారంభమైన తర్వాత ఇవ్వాలనిజిల్లా ఉపాధ్యక్షుడు బల్ల.ధర్మారావు కోరారు. ఏపీటీఎఫ్ 1938 కవిటి మండల శాఖ అత్యవసర సమావేశం ఏర్పాటు చేసి విద్యాశాఖ ఉపాధ్యాయులపై కల్పిస్తున్న ఒత్తిడిని ఖండించారు.ఈ సమావేశంలో ఏపీటీఎఫ్ ప్రతినిధులుకొత్తపల్లి.రంగారావు , త్రిలోచన బిసాయి,హిమకుమార్, శమల్ల.రాజబాబు,మొర్రి.గోపి, జల్లు.విజయలక్ష్మి,బల్లెడ.భారతి దేవి, బొడ్డ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

